Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 26] AMARAVATI, WEDNESDAY, 21st SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 21st September, 2022.

### L. A. Bill No. 26 of 2022

**A BILL FURTHER TO AMEND THE DR. N.T.R. UNIVERSITY OF HEALTH SCIENCES ACT, 1986.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-third Year of the Republic of India as follows

1. (1) This Act may be called the Dr. N.T.R. University of Health Sciences (Amendment) Act, 2022. *Short title and commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint.

2. In the Dr. N.T.R. University of Health Sciences Act, 1986 for the words, "Dr. N.T.R. University of Health Sciences" wherever they occur, the words "Dr. Y.S.R. University of Health Sciences" shall be substituted. *Amendment of Act 6 of 1986.*

## STATEMENT OF OBJECTS AND REASONS

Dr. Y.S. Rajasekhar Reddy, Ex-Chief Minister of Andhra Pradesh (2004-2009), being a doctor, himself had- made an immense contribution to the health sector. He had started "Aarogyasri programme" in 2007 to help the poor people get the secondary and tertiary treatment with dignity at corporate hospitals free of cost to reduce out of pocket expenditure on health. The programme was first of its kind in India to make available costly life saving treatment at empanelled hospitals within the reach of poorest of the poor without any need to spend a single rupee. This had revolutionized the patient care for the poor and many State Governments started similar programmes. Government of India also started " Ayushman Bharat-PM Jana Arogya Yojana" in the similar lines during 2018 taking the inspiration from Aarogyasri scheme.

It is further stated that the 108 "Emergency response system" started during his tenure as Chief Minister has greatly helped in providing the services to shift the patients in case of Fire, Health emergency, accidents etc., to provide medical treatment within golden hour saved millions of lives. Similarly, 104 services to provide mobile medical services in rural, tribal and remote areas has greatly helped in improving the public health in rural and far flung areas. During his tenure (2004 - 2009), 3 new Medical Colleges are sanctioned in addition to existing 7 Medical Colleges which were established in more than 5 decades.

The Government taking his ideas had initiated various measures to improve the health care in Andhra Pradesh. The Government ' has sanctioned 17 new Medical Colleges, revamped Aarogyasri programme by increasing procedures from 1059 to 2446 and started "Aarogya Asara" i.e. sanction of Post operative sustenance allowance to take care of loss of wage income during the patient recovery period. Government also announced "Family Physician concept" by revamping 104 MMU services by increasing the sub-centers to bring the rural health clinics nearer to the people. NADU NEDU programme initiated by Government is changing the face of health care infrastructure in Government sector.

In acknowledgement of the services rendered by Dr. Y.S. Rajasekhar Reddy, Ex-Chief Minister inter-alia to the medical field as a tribute to the great achiever in this field, Government have decided to rename the University as proposed.

This Bill seeks to give effect to the above decisions.

**VIDADALA RAJINI,**
Minister for Health, Family Welfare and
Medical Education.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**VIDADALA RAJINI,**
Minister for Health, Family Welfare and
Medical Education.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Dr. N.T.R. University of Health Sciences (Amendment) Bill, 2022, After it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**VIDADALA RAJINI,**
Minister for Health, Family Welfare and
Medical Education.

**P. BALAKRISHNAMACHARYULU,**
*Secretary to State Legislature.*

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2022, సెప్టెంబరు నెల, 21వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

**2022 లోని 26వ శాసనసభ బిల్లు**

డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ చట్టము, 1986ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

1986లోని 6వ చట్టమునకు సవరణ.

2. డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ చట్టము, 1986లో "డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయము" అను పదములు ఎక్కడ వచ్చినను అక్కడ "డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయము" అను పదములను ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి (2004-2009) ఒక వైద్యుడుగా ఉండి, ఆరోగ్య రంగానికి అపారమైన సేవలనందించారు. ఆరోగ్యంపై వ్యక్తిగత ఖర్చును తగ్గించడానికి, కార్పొరేటు ఆసుపత్రులలో ఉచితంగా గౌరవప్రదమైన ద్వితీయ మరియు తృతీయ శ్రేణి చికిత్సను పొందుటకుగాను పేద ప్రజలకు సహాయాన్ని అందించడానికై 2007లో "ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని" ఆయన ప్రారంభించారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయనవసరం లేకుండా నిరుపేదలకు, జాబితాలో ఉన్న ఆసుపత్రులలో ఖరీదైన ప్రాణ రక్షణ చికిత్సను అందుబాటులోనికి తీసుకువచ్చే ఈ కార్యక్రమము భారతదేశంలోనే మొట్ట మొదటిది. ఇది పేదవారి కోసం రోగి సంరక్షణను విప్లవాత్మకంగా మార్చింది మరియు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభించాయి. భారత ప్రభుత్వం కూడా ఆరోగ్యశ్రీ పథకం నుండి ప్రేరణతో 2018లో ఇదే తరహాలో "ఆయుష్మాన్ భారత్-పిఎం జన ఆరోగ్య యోజన"ను ప్రారంభించింది.

అంతేకాకుండా ముఖ్యమంత్రిగా ఉన్న అతని పదవీ కాలంలో ప్రారంభించిన 108 "అత్యవసర స్పందన వ్యవస్థ" అగ్ని ప్రమాదాలు, ఆరోగ్య అత్యవసర పరిస్థితి, ప్రమాదాలు మొదలైన సందర్భాలలో రోగులను తరలించడానికి, అమూల్యమైన సమయంలో వైద్య చికిత్సను అందించడంలో గొప్పగా సహాయపడిందని, లక్షలాది మంది ప్రాణాలను కాపాడిందని తెలియజేయడమయింది. అదే విధంగా, 104 సేవలు, గ్రామీణ మరియు సుదూర ప్రాంతాలలోని ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాలలో సంచార చికిత్స అందించడానికి ఎంతో దోహదపడ్డాయి. అతని పదవీ కాలంలో (2004-2009) 5 దశాబ్దాల పైబడి స్థాపించబడి ప్రస్తుతమున్న 7 వైద్య కళాశాలలకు అదనంగా 3 కొత్త వైద్య కళాశాలలను మంజూరు చేయడమైనది.

ప్రభుత్వము అతని ఆలోచనలను పాటిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి అనేక చర్యలను ప్రారంభించింది. ప్రభుత్వం 17 కొత్త వైద్య కళాశాలలను మంజూరు చేసింది. చికిత్సలను 1059 నుండి 2446కు పెంచడం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని పునరుద్ధరించింది మరియు రోగి కోలుకొనే సమయంలో వేతన ఆదాయంలో నష్టాన్ని భర్తీచేయడానికి "ఆరోగ్య ఆసరా" అంటే పోస్ట్ ఆపరేటివ్ పోషణ భత్యాన్ని మంజూరు చేయడం ప్రారంభించింది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు చేరువగా తీసుకురావడానికై ఉప కేంద్రాలను పెంచడం ద్వారా 104 ఎంఎంయు సేవలను పునరుద్ధరించి "కుటుంబ వైద్యుని విధాన" ఆలోచనను కూడా ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన 'నాడు-నేడు' కార్యక్రమము, ప్రభుత్వ రంగంలో వైద్య సంరక్షణ మౌలిక సదుపాయాల కల్పన ముఖ చిత్రాన్ని మార్చి వేస్తున్నది.

మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వైద్య రంగానికి సంబంధించిన ఇతర విషయాలలో అందించిన సేవలకు గుర్తింపుగాను, ఈ రంగంలో గొప్ప సాధకునికి నివాళిగా ప్రతిపాదించిన విధంగా విశ్వవిద్యాలయానికి తిరిగి నామకరణం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలు చేయుటకు ఉద్దేశిస్తుంది.

విడదల రజని
ఆరోగ్య కుటుంబ సంక్షేమ
మరియు వైద్య విద్య శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1 (2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

విడదల రజని
ఆరోగ్య కుటుంబ సంక్షేమ
మరియు వైద్య విద్య శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

విడదల రజని
ఆరోగ్య కుటుంబ సంక్షేమ
మరియు వైద్య విద్య శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.